మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

శుక్రవారం FRIDAY 13.9.2024
కరీంనగర్ KARIMNAGAR

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 79 ‖ వెల (Price) రూ.6.50
పేజీలు: 14 Pages: 14

శుక్రవారం, సూర్యోదయం: 6-04, సూర్యాస్తమయం: 6-20. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం శుక్ల పక్షం తిథి: దశమి రాత్రి 10-30 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ రాత్రి 9-36 వరకు. వర్జ్యం: ఉదయం 7-22 నుంచి ఉదయం 8-57 వరకు, పునర్ వర్జ్యం: తెల్లవారుజామున 5-15 నుంచి మర్నాడు ఉదయం 6-47 వరకు. రాహుకాలం: ఉదయం 10-40 నుంచి పగలు 12-11 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-31 నుంచి ఉదయం 9-20 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-36 నుంచి పగలు 1-25 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-50 నుంచి సాయంత్రం 6-25 వరకు. ఉత్తరా కార్తె ఉదయం 9-34 గంటలకు.

• చేతిలో రాజ్యాంగం



• చేసేది రౌడీయిజం





• కౌశిక్ ఇంటిమీదికి కాంగ్రెస్ రౌడీ మూక



• మాజీ మంత్రులపైకి ఎగిసిన ఖాకీ




# కాంగ్రెస్ గూండారాజ్!

## ఎమ్మెల్యే గాంధీ గూండాయిజం.. కౌశిక్‌రెడ్డి ఇంటిపై మూక దాడి.. పోలీసుల సమక్షంలోనే విధ్వంసకాండ

## కౌశిక్‌ను హౌజ్ అరెస్టు చేసి 'సహకారం'.. ఫ్యాక్షనిస్టుల తరహాలో 9 కిలోమీటర్లు కాన్వాయ్‌తో రౌడీ దండు

## పోలీసులను అరగంట దాకా అటు వెళ్లొద్దన్న పెద్దలు?.. కౌశిక్‌కు మద్దతుగా తరలివచ్చిన బీఆర్‌ఎస్ నాయకులు

## పోలీసు కమిషనరేట్‌లోనే వారిపై దౌర్జన్యం.. గాంధీకేమో స్టేషన్ బెయిల్.. బీఆర్‌ఎస్ నేతలకేమో అరెస్టులు

### బీఆర్‌ఎస్ నేతలకు మద్దతుగా తిరగబడ్డ ప్రజానీకం.. పోలీసుల లాఠీచార్జ్




బీఆర్‌ఎస్ నేతలను విడుదల చేయాలంటూ పోలీస్ స్టేషన్ ముందు పెద్ద సంఖ్యలో ఆందోళనకు దిగిన ప్రజానీకం.




బీఆర్‌ఎస్ నేతలను తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్న ప్రజలపై లాఠీచార్జి చేస్తున్న పోలీసులు

> నెత్తురు సలసల మరిగే దృశ్యం.
> ఏం జరుగుతున్నది తెలంగాణలో..!

ఎవడు తెచ్చిన రాజ్యంలో ఎవడు అధికారం చెలాయిస్తున్నడు?
తెరముందు బొమ్మ ఎవరు? తెర వెనుక నడిపిస్తున్నదెవరు?

*ఎవరి దోపిడీ వద్దని స్వరాష్ట్రం తెచ్చుకున్నామో వాళ్లే మన మీద గూండాగిరి.*

*తెలంగాణ గుండెకాయ మీద పట్టపగలు గూండాల స్వైరవిహారం. అధికారం మోకరింపు!*

> ఎమ్మెల్యే ఇంటి మీద దాడికి 'అరగంట అటువైపు వెళ్లకుండా' ఆదేశాలట! పరాయి గూండాలకు రాచమర్యాదలట. న్యాయం అడిగిన భూమిపుత్రుల ఈడ్చివేతట. గత పదేండ్లలో ఏనాడన్నా ఇలాంటి దృశ్యాలు చూశామా? ఇక్కడ భూమిపుత్రుడి మీద చెయ్యెత్తినోడున్నడా? తెలంగాణ మీద నోరెత్తినోడున్నడా? సాక్షాత్తు ఎమ్మెల్యే అయిన తెలంగాణ బిడ్డ మీద బూతు పురాణమా? ఏకంగా ఇంటి మీద దాడికి తెగింపా?

ఎవరిచ్చిన అలుసు? ఎవరు రాసిన స్క్రిప్టు? ఎటు పోతున్నం? రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నడుస్తున్నదా? ఫ్యాక్షనిస్టు ప్రభుత్వం నడుస్తున్నదా? ఇమేజ్ పెంచడానికి పీఆర్ స్టంట్లు. విపక్షాలను అణచివేయడానికి దాడులు! నల్లగొండలో దాడి.. ఖమ్మంలో దాడి.. సిద్దిపేటలో దాడి. ఇప్పుడు హైదరాబాద్‌లో దాడి.. ప్రతిపక్షాన్ని భయపెట్టి నోరు మూయించే యత్నం. దాడులతో భీతావహులను చేసే కుట్ర. ఎవరు చురుగ్గా ఉంటే వారిని టార్గెట్ చేసే ఫ్యాక్షన్ రాజకీయం ఇపుడు తెలంగాణలో అమలు చేస్తున్నట్టున్నది.

> ..కానీ మహామహా పర్వతాలనే ఢీ కొట్టిన ఉద్యమ పార్టీకి
> ఈ పిపీలికాలు, పీఆర్‌గాళ్లు ఓ లెక్కా?


- గంటలతరబడి పోలీస్ వాహనాల్లో బీఆర్‌ఎస్ నేతలు
- హైదరాబాద్ నుంచి రంగారెడ్డి జిల్లాకు తరలింపు
- రోడ్లపై పండుకొని వాహనాలను అడ్డగించిన జనం
- తలకొండపల్లిలో పోలీసు వాహనాల టైర్లకు నిప్పు
- కేశంపేట స్టేషన్ సమీపంలోనే హోరెత్తిన నిరసన
- రేవంత్‌రెడ్డీ ఖబర్దార్, సీఎం డౌన్ డౌన్.. నినాదాలు
- గులాబీ శ్రేణులు, సానుభూతిపరులపై లాఠీచార్జ్
- ప్రజా ఆందోళనకు తలొగ్గిన పోలీసు అధికారులు
- రాత్రి 11:30కి బేషరతుగా బీఆర్‌ఎస్ నేతల విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్12 (నమస్తే తెలంగాణ): తెలంగాణ గుండెపై కిరాయి గూండాల దాడి! పరాయినోళ్ల నుంచి పచ్చిబూతులు! హుజూరాబాద్ గడ్డపై పుట్టినోడు లోకల్ కాదట. ఎక్కడినుంచో వచ్చినోళ్లు స్థానికులట! హైదరాబాద్ వాళ్ల ఏరియానట! ప్రశ్నిస్తే ఇక్కడ తిరగనివ్వరట! తెలంగాణ నడిబొడ్డున సాగిన రౌడీరాజ్యంలో వినిపించిన మాటలివి! ఎక్కడినుంచి వచ్చిందా ధైర్యం? ఎవరి అండ చూసుకుని ఆ వీరంగం? పదేండ్లు కనపడని మూకలు.. మళ్లీ తోక జాడిస్తున్నయ్ ఎందుకు? ఒక ఎమ్మెల్యే ఇంటిపైనే దాడికి తెగబడేంత అలుసు ఎవరిచ్చారు? అడిగితే కేసులు.. నిలదీస్తే దాడులు.. ఆందోళనకు దిగితే అరెస్టులు! తెలంగాణలో ఇప్పుడిదే ప్రభుత్వ › 10వ పేజీలో




Silent Dehydration refers to mild to moderate Non-Diarrheal Dehydration only. The information provided are scientific facts only and not a substitute for any professional advice. Please consult a Doctor/ Nutritionist for more details on Silent Dehydration.
*Basis IQVIA MAT Survey-Sep 22-Oct 23 for ORSL® Brand | Creative Visualization. Refer product pack for details. ORSL® variants are standardized "food" products in the category of 'Electrolyte Drinks' under FSSAI. ORSL® is only a trademark and does not represent its true nature. These are not an ORS. DO NOT USE DURING DIARRHEA. ORSL® is not intended for prevention, alleviation, treatment, or cure of any disease or disorder.
^Reference: Reddy BR et al. Effectiveness of ORSL® Variants as an Adjuvant along with Standard-of-care Treatment in the Restoration of Oral Fluid, Electrolytes, and Energy in Patients with Fever and/or General Weakness in Indian Patients in an Outpatient Setting. J Assoc Physicians India 2024;72(6):7-15. This study was done in patients with Fever and/or General Weakness The claim refers to ORSL® Apple Drink and ORSL® Plus Orange Drink Interventional/Clinical Study was conducted in Nov. 2021 to check effectiveness of ORSL® variants as an adjuvant along with core treatment in patients with Fever and/or general weakness. Results are based on 'Patient Reported Outcomes'.

ఆర్మీ అధికారులపై దాడి..
**స్నేహితురాలిపై గ్యాంగ్‌రేప్**
మధ్యప్రదేశ్‌లో దారుణం › 7




### తెలంగాణ బిడ్డలపై సర్కార్ కక్ష

- 'స్థానికత'పై సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైద్యారోగ్య శాఖ
- జీవో-33పై మొండిగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రాష్ట్ర విద్యార్థులకు నష్టం కలుగకుండా చూడాలన్న హైకోర్టు
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో వేలాది మంది విద్యార్థులు ఆగం
- నిలిచిపోయిన ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియ › 13

బాత్రూం డోర్లు పగులగొట్టి
**విద్యార్థినులపై దాడి**
స్నానం లేటుగా చేస్తున్నారని పిల్లలపై పీఈటీ దౌర్జన్యం
సిరిసిల్లలో దారుణం › 13

గురుకుల జేఏసీ
**సమ్మె నోటీసు**
పనివేళలు మార్చాలని అల్టిమేటం › 12
18 నుంచి ఆందోళన



### సీపీఎం అగ్రనేత ఏచూరి ఇకలేరు › 7

- ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్‌తో కన్నుమూత
- ప్రధాని మోదీ, రాహుల్, కేసీఆర్ సంతాపం